విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 21 నవంబర్ 2024 పేజీలు :5 వేల : 5.00



## వేములవాడ రాజన్న ఆలయంలో
## సీఎం రేవంత్ ప్రత్యేక పూజలు




**మన వార్త** సిఎం హెూదాలో రేవంత్ రెడ్డి తొలి సారి వేములవాడలో పర్యటిస్తున్నారు. వేముల వాడకు చేరుకున్న సీఎంకి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జ్ఞాపికను అందించారు.రాజన్న ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం స్వామి వారికి కోడే మొక్కులు చెల్లించారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ గణపతి స్వామికి మొక్కులు చెల్లించి పూజలో పాల్గొన్నారు. నంది దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనానికి ముందు రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ధర్మగుండం వద్ద 76 కోట్లతో చేపట్టే ఆలయ అభివృద్ధి పనులకు సీఎం శంఖుస్థాపన చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం స్థల పురాణాన్ని పురోహితులు వివరించారు. అనంతరం అధికారులు దేవాలయ అభివృద్ధి పనుల వివరించారు.కాగా.. ఈ పర్యటన సందర్భంగా సీఎం రాజన్న సిరిసిల్ల జిల్లాపై వరాల జల్లు కురిపించారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం 694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేస్తారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు, రూ. 45 కోట్లతో చేపట్టే మూల వాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ.166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహిస్తారు. రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చూడతారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. రూ.235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేపడతారు.




## ఆహారం, మందులు నిల్వ చేసుకోండి




**మన వార్త** అణుయుద్ధం వచ్చే అవకాశం ఉన్నది. సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండండి' అంటూ తమ పౌరులను ఐరోపా దేశాలు అప్రమత్తం చేస్తున్నాయి.రష్యాపై దీర్ఘశ్రేణి క్షిపణులతో దాడి చేసేందుకు ఉక్రెయిన్‌కు అమెరికా అనుమతించడం, దీనిని స్పందన తమ అణువిధానాన్ని రష్యా మార్చుకోవడంతో ఐరోపాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో యుద్ధమే సంభవిస్తే ఎలా వ్యవహరించాలి, ఏం చేయాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి వంటి అంశాలను స్వీడన్, ఫిన్‌లాండ్, నార్వే, డెన్మార్క్ వంటి దేశాలు ప్రజలకు వివరిస్తున్నాయి.ఈ మేరకు స్వీడన్, నార్వే పాంప్లెట్లను పంపిణీ చేస్తుండగా, ఫిన్‌లాండ్ ఒక ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేసింది. అణుదాడి సహా అత్యవసర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున నిత్యావసర వస్తువులు, మంచినీరు, ఔషధాలను నిల్వ చేసుకోవాలని ప్రజలకు డెన్మార్క్ ఈమెయిళ్లు పంపించింది. ఐయోడిన్ ట్యాబ్లెట్లు, సులువుగా వండుకునే ఆహారం, పెంపుడు జంతువులకు ఆహారం నిల్వ చేసుకోవాలని, బ్యాకప్ విద్యుత్తు సదుపాయం ఏర్పాటు చేసుకోవాలని ఫిన్‌లాండ్ సూచించింది. ఆలుగడ్డలు, క్యాబేజ్, క్యారెట్, గుడ్లు వంటి నిత్యావసర వస్తువులను నిల్వ చేసుకోవాలని ప్రజలను స్వీడన్ కోరింది.

## 45 నిమిషాల్లో 55 సార్లు కేసీఆర్‌నే తలుచుకున్నారు..



**మన వార్త** వరంగల్ ప్రసంగంలో సీఎం రేవంత్ 45 నిమిషాల్లో 55 సార్లు మాజీ సీఎం కేసీఆర్నే తలుచుకున్నారని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు. కురుమూర్తి స్వామి మీద ఒట్టు పెట్టి రేవంత్ మాట తప్పారని..మాట తప్పడం, మోసం, అబద్ధాలు రేవంత్ డిఎన్ఏ లోనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు అన్నీ కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అంటే రేవంత్కు భయం పట్టుకుందని అన్నారు.

## బైడెన్ గ్రీన్‌సిగ్నల్
### రష్యాపైకి దూసుకెళ్లిన ఉక్రెయిన్ క్షిపణులు



**మన వార్త** అమెరికా తయారీ లాంగ్‌రేంజ్ క్షిపణులు వాడేందుకు అధ్యక్షుడు బైడెన్ అనుమతివ్వగానే ఉక్రెయిన్ వాటి వాడకాన్ని మొదలు పెట్టింది. అమెరికా తయారీ లాంగ్‌రేంజ్ ఆర్మీ ట్యాక్‌టికల్(ఏటీఏసీఎంఎస్) మిసైల్‌ను మంగళవారం(నవంబర్ 19) రష్యా భూభాగంపైకి ఉక్రెయిన్ ప్రయోగించినట్లు సమాచారం. ఈమేరకు ఉక్రెయిన్ మీడియా కథనాలు ప్రచురించింది. రష్యా,ఉక్రెయిన్ సరిహద్దులో ఉన్న రష్యాలోని కరాచేవ్ నగరంలోని మిలిటరీ స్థావరాలపై ఉక్రెయిన్ దాడి చేసినట్లు కథనాల సారాంశం. అమెరికా కంపెనీ లాక్‌హిడ్ మార్టిన్ తయారు చేసిన ఏటీఏసీఎంఎస్ లాంగ్‌రేంజ్ క్షిపణులు సుదూర ప్రాంతాల్లోని లక్ష్యాలను సులభంగా చేధించగలవు. చాలా ఎత్తు నుంచి వెళ్లి లక్ష్యాలను తాకడం వీటి ప్రత్యేకత. ఈ క్షిపణులతో రష్యాలోని ఎంత దూర ప్రాంతంపై అయినా ఉక్రెయిన్ దాడులు చేసే వీలుంది.రష్యాపై లాంగ్‌రేంజ్ మిసైల్స్‌ను వాడేందుకు ఉక్రెయిన్ ఎప్పటినుంచో అమెరికాను అనుమతి అడుగుతోంది. అయితే బైడెన్ తన అధ్యక్ష పదవీ కాలం ముగియనుందనగా తాజాగా అందుకు అనుమతిచ్చారు. అయితే ఉక్రెయిన్ క్షిపణి దాడిపై రష్యా ఎలా ప్రతిస్పందిస్తుందనేదానిపై ఉత్కంఠ నెలకొంది. యుద్ధం ఏ మలుపు తిరుగుందోనని ప్రపంచదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్ మిసైళ్ల దాడి నిజమే: ధృవీకరించిన రష్యా..తమ దేశంపైకి ఉక్రెయిన్ ఆరు అమెరికా తయారీ లాంగ్‌రేంజ్ క్షిపణులు ప్రయోగించినందని రష్యా మిలిటరీ వెల్లడించినట్లు రష్యా మీడియా తెలిపింది. ఆరు మిసైళ్లలో ఐదింటిని రష్యా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ అడ్డుకోగా ఒక మిసైల్‌ను ధ్వంసం చేసింది. ధ్వంసమైన మిసైల్‌కు సంబంధించిన శకలాలు పడడంతో కరాచేవ్ నగరంలోని మిలిటరీ స్థావరంలో మంటలు లేచాయి. అయితే ఈ దాడిలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని రష్యా మిలిటరీ తెలిపింది.

## పార్ట్ టైం రాపిడో నడుపుతున్న
### వీడియో జర్నలిస్ట్ యాక్సిడెంట్‌లో మృతి




**మన వార్త** రెక్కలుముక్కలు చేసుకొని కష్టపడుతూ.. పని చేసుకుంటుంగా మృత్యువు అతన్ని ఓ ఖరీదైన కారు రూపంలో కబళించింది. చెన్నై పాండి బజార్‌కు చెందిన ప్రదీప్ కుమార్ ప్రముఖ తెలుగు న్యూస్ ఛానెల్‌లో కెమెరాపర్సన్‌గా పని చేస్తూ..పార్ట్‌టైమ్ ర్యాపిడో డ్రైవర్‌గా చేస్తుంటాడు. చాలీచాలని జీతంతో పార్ట్ టైంలో బైక్ రాపిడో నడిపి కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నవంబర్ 19న రాత్రి మధురవాయల్, తాంబరం ఎలివేటెడ్ బైపాస్‌పై స్పీడ్ గా వస్తున్న బీఎండబ్ల్యూ కారు ప్రదీప్ బైక్ ని ఢీకొట్టింది. దీంతో బైక్ పూర్తిగా ధ్వంసమైంది. బైక్ నడుతున్న ప్రదీప్ ఎగిరి 100 మీటర్ల దూరంలో పడ్డాడు. తీవ్రంగా రక్తస్రావం అయ్యింది. దీంతో ప్రదీప్ కుమార్ అక్కడిక్కడే చనిపోయాడు. కారు నడిపిన వ్యక్తి వాహనం అక్కడే వదిలేసి పారిపోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న బీఎండబ్ల్యూ కారు డ్రైవర్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో విస్తృత తనిఖీలు



**మన వార్త** శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలోని జాతీయ రహదారిపై ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. వరంగల్, హుజురాబాద్ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను సునిషితంగా తనిఖీలు నిర్వహించారు.వేములవాడకు సీఎం వస్తున్నందున కొంతమంది శాంతి భద్రతలకు విఘాతం కలిగించి సీఎం పర్యటన అడ్డుకుంటారనే సమాచారంతో తనిఖీలు నిర్వహించినట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్సై కొత్తపల్లి రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్
### శబరిమలకు 26 స్పెషల్ ట్రైన్స్




**మన వార్త** అయ్యప్పల సీజన్ ప్రారంభమైంది. అయ్యప్ప భక్తులు మాల వేసకుని పూజలు చేస్తున్నారు. శబరిమలలో మండల పూజలు ప్రారంభమయ్యాయి. శబరి కొండపై భక్తుల రద్దీ పెరిగింది.ఈ క్రమంలో రైల్వే శాఖ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా స్పెషల్ ట్రైన్స్ ను ప్రకటించింది. ఇప్పటికే ఈ రైళ్లకు రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది. హైదరాబాద్(మౌలాలి) నుంచి కొల్లాంకు డిసెంబరు 6, 13, 20, 27 తేదీల్లో, మచిలీపట్నం నుంచి కొల్లాంకు డిసెంబరు 2, 9, 16, 23, 30 తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. కొల్లాం నుంచి మౌలాలికి డిసెంబరు 8, 15, 22, 29 తేదీల్లో.... కొల్లాం నుంచి మచిలీపట్నంకు డిసెంబరు 4, 11, 18, 25, జనవరి ఒకటవ తేదీల్లో ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయి. మౌలాలి-కొల్లాం మధ్య రైలు నెం.07143 నవంబర్ 22, 29... డిసెంబర్ 6, 13, 20, 27 తేదీల్లో ప్రత్యేక సర్వీసులు ఖరారు చేసారు. కొల్లాం - మౌలాలి మధ్య రైలు నెం. 07144 నవంబర్ 24, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో స్పెషల్ ట్రైన్స్ ప్రకటించారు. మచిలీపట్నం-కొల్లం మధ్య (07145) ప్రత్యేక రైలు నవంబర్ 25, డిసెంబర్ 2, 9, 16 తేదీల్లో నడపుతున్నారు. కొల్లాం- మచిలీపట్నం రైలు నెం. 07146 నవంబర్ 20, 27, డిసెంబర్ 4, 11, 18 తేదీల్లో మొత్తం 10 సర్వీసులను షెడ్యూల్ చేసారు. అదే విధంగా మచిలీపట్నం-కొల్లం రైలు నెం.07147 డిసెంబర్ 23, 30 తేదీల్లో నడవనుంది. ఇక కొల్లాం-మచిలీపట్నం రైలు నెం. 07148 డిసెంబర్ 25, జనవరి 1వ తేదీన మొత్తం నాలుగు సర్వీసులు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. డిమాండ్ కు అనుగుణంగా డిసెంబర్ ద్వితీయార్ధంలో మరిన్ని ప్రత్యేక రైళ్ల పైన నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ప్రయాణికులు ఈ ప్రత్యేక రైళ్లను వినియోగించుకోవాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సూచించారు.

## భద్రాచలంనియోజకవర్గం.పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 20 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాచలం పట్టణ పరిధిలోని ఇండస్ట్రీ ఏరియా.కొత్తకాలనీ.శాంతినగర్.గ్రంధాలయం.జగదీష్ కాలనీ.నందు అభివృద్ధి–సంక్షేమంలో భాగంగా.మండల స్థాయి నాయకులు%ఉ%కార్యకర్తల సమన్వయంతో నూతనంగా మంజూరైన పలు సి.సి.రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన నియోజకవర్గ శాసనసభ్యులు...ప్రజాసేవకులుతెల్లం వెంకటరావు" ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు గౌరవ ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలకడం జరిగిందిఈప్రారంభోత్సవకార్యక్రమంలోగ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు పి.ఆర్.ఏ.ఈ శ్రీరామ్, భద్రాచలం మండలం నాయకులు భోగాల శ్రీనివాస రెడ్డి–భీమవరంవెంకటరెడ్డి–ఎండి నవాబ్, రాము, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎంజీఎం పై దృష్టి పెట్టాలి



**వరంగల్ నవంబర్ 20(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** వరంగల్ పేదల హస్పిటల్ ఎంజీఎం పై జిల్లా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగం దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు విజ్ఞప్తి చేసినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో పాల్గొని డాక్టర్ శేషు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఎంజీఎం హస్పిటల్ లో నెలకొన్న పరిస్థితుల వలన పేద ప్రజాలకు,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందటం లేదు ఎంజీఎం పాలనా వ్యవస్థలో నెలకొన్న సహాయ నిరాకరణ వలన సూపరిండెంట్ మురళి రాజీనామా చేయడం ఎంజీఎం హాస్పిటల్ లో నెలకొన్న పరిస్థితులకు అద్దం పడుతుంది. కోవిడ్ లాంటి విపత్కర పరిస్తితులలో సమర్ధవంతంగా వ్యవహరించి ఎంజీఎం పాలనా వ్యవస్థని గాడిలో పెట్టి సమర్ధవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న వలపదాసు చంద్రశేఖర్ నీ బదిలీ చేసిన తర్వాత ఎంజీఎం హస్పిటల్ లో పాలనా వ్యవస్థలో సమన్వయం లేకపోవడం వలన పేద రోగులకు సరైన వైద్య సౌకర్యాలు అందటం లేదు కాబట్టి జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు జోక్యం చేసుకొని ఎంజిఎం పాలనా వ్యవస్థని గాడిలో పెట్టి వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలని అభిప్రాయపడినారు ఈ కార్యక్రమంలో ఎర్ర బొజ్జ రమేష్, నరేందర్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంకు స్వాగతం పలికిన కవ్వంపల్లి



**శంకరపట్నం:నవంబర్ 20(మనవార్త ప్రతినిధి నేరేళ్ళ సంతోష్ )**
వేములవాడ పర్యటనకు బుధవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర బీసీ సంక్షేమం,రవాణా శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులతో కలిసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సీఎం కు పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## నూతన జంటను ఆశీర్వదించిన చెన్నూర్ ఎమ్మెల్యే



**శంకరపట్నం:నవంబర్ 20(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో విఎస్ఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన వివాహ వేడుకలకు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై నూతన వధావరులను ఆశీర్వదించారు. శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన ఉప్పుగల్ల శ్రీనివాస్ రెడ్డి–రమ దంపతుల సమత వివాహం యైటింక్లైన్ కాలనీకి చెందిన అయిరెడ్డి సంపత్ రెడ్డి– శారద కుమారరుడు సుసిధర్ రెడ్డి వివాహం బుధవారం జరగగా నూతన జంటను ఆశీర్వదించారు ఆయన వెంట ఉప్పుగళ్ల మల్లా రెడ్డి ఉన్నారు.

## రెవిన్యూ డివిజన్లో జాబ్ చార్ట్ ఇవ్వకుండానే నెల నెల జీతాలు



**–15 నెలలైనా జాబ్ చార్ట్ ఊసే లేదు...**
**హుజూర్ నగర్ నవంబర్ 20 (మనవార్త)**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్, కోదాడ రెవిన్యూ డివిజన్లలో జాబ్ చార్ట్ ఇవ్వకుండానే నెల నెలా జీతాలు మాత్రం ఇస్తున్నారు. వీఆర్ఏలుగా పనిచేసిన వారికి గత బీఆర్ఎస్ ప్రభుత్వము 2023 ఆగస్టులో పర్మినెంట్ చేసి రికార్డు అసిస్టెంట్లు గాను జూనియర్ అసిస్టెంట్లు గాను ప్రమోషన్లు కల్పించి 15 నెలలైనా జాబ్ చార్ట్ ఊసే అధికారుల నిర్లక్ష్యానికి ఆశ్చర్యమేస్తుంది. 15 నెలలుగా రోజూ ఆఫీసుకు వచ్చి పోవడమే తప్పా నేటి వరకు వారికి సెక్షన్లు కేటాయించి వారి చేత పని చేయించుకున్న దాఖలాలు లేదంటే రెవిన్యూ అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు,నలుగురు రికార్డ్ అసిస్టెంట్లకు నేటి వరకు సెక్షన్లు అప్పజెప్పకుండా ఖాళీగా కూర్చోబెట్టడం ఒక విడ్డూరమయితే స్థానికంగా పనిచేస్తున్న ఒక జీరాక్స్ సెంటర్ యజమాని తహసిల్దార్ కార్యాలయంలో అన్ని తానే ధరణి రిజిస్ట్రేషన్ల నుండి ప్రజలకు కావలసిన ప్రతి పనిని తానే మీదేసుకొని చేస్తుంటే అధికారులు సహకరించడం మరో విడ్డూరం. జీరాక్స్ సెంటర్ యాజమాని నుండి ముడుపులు అందడంతోనే ఆయన పనులు చకచకా అయిపోతున్నాయని ఆరోపణలున్నాయి. ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక ఆర్ఐ లతోనే కార్యాలయంలోని అన్ని పనులు చేయిస్తుంటే ఉద్యోగాలు పొంది 15 నెలలుగా జీతాలు పొందుతూ రిజిస్టర్లలో సంతకాలు చేస్తూ కాగితాలపై కలం పెట్టనియకుండా వారిని ఎందుకు తహసిల్దార్ కార్యాలయంలో ఖాళీగా కూర్చోబెట్టారో అంతు బట్టని భేతాళ ప్రశ్నగా మారింది. ఇదే విధంగా నియోజకవర్గంలోని పాలకీడు నేరేడుచర్ల మండలాల లోనూ కోదాడ నియోజకవర్గం లోని చిలుకూరు మండలంలోనూ కొనసాగుతున్నా డివిజన్ స్థాయి అధికారులకు తెలియకపోవడం శోషనీయం.

## ఏఐటీఎసి శిక్షణ తరగతులకు హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 20 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లో బందెల నర్సయ్య ప్రాంగణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎఐటియుసి శిక్షణ తరగతులకు హాజరైన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జమలయ్య ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నా రాటి ప్రసాద్ కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి కార్యదర్శి మల్లికార్జున రావు గారు పలువురు ఎఐటియుసి నాయకులు పాల్గొన్నారు.

## దళారుల చేతిలో రైతులు నష్టపోవద్దు సుజాతనగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి జినర్మద



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 20(మన వార్త ప్రతినిధి )**
రైతులు దళారుల చేతుల మోసపోవద్దని సుజాతనగర్ మండల వ్యవసాయశాఖ అధికారి జి. నర్మద అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని రైతులు తమ పంట పొలంలోని పత్తిని తీశాక 12% తేమ ఉండేలా చూసుకొని అమ్మకాలు జరపాలన్నారు. మండలాల్లోని జినింగ్ మిల్లులో పాట్లు చేసిన ప్రభుత్వ సిసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి అమ్మకాలు చేసుకోవాలన్నారు. దళారుల చేతిలో పడి రైతులు నష్టపోవద్దని తెలిపారు.

## హసన్ పర్తి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తులదే హవా



**హసన్ పర్తి నవంబర్20(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**
హనుమకొండ కరీంనగర్ ప్రధాన రహదారిలోని హసన్పర్తి తాహసిల్దార్ కార్యాలయంలో ఏ చిన్న పని కావాలన్నా ప్రైవేట్ వ్యక్తులదే హవ కొనసాగుతుంది. ఆ ప్రైవేట్ వ్యక్తులు తమ గ్రామాల్లోని ఏ సమస్య వచ్చినా తామే పరిష్కరిస్తామని మామూలు ఇస్తేనే పని అవుతుందని వారిని బుట్టలో దింపుతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆ ప్రైవేట్ వ్యక్తులనే ఆశ్రయిస్తున్నారు. దీంతో హసన్పర్తి తాహసిల్దార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులదే హవా కొనసాగుతుంది. వీఆర్ఏలను గత ప్రభుత్వంపర్మినెంట్ చేయడంతో ఇతర కార్యాలయాలలో వారిని కేటాయించినప్పటికీ తమ కుమారులు ఇంతకు ముందు ఉన్నటువంటి పాతపరిచయంతో తాహసిల్దార్ కార్యాలయాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, కుర్చీలలో కూర్చొని పైరవీల దందా కొనసాగిస్తున్నారు.కాబట్టి తాహసిల్దార్ స్పందించి ప్రైవేట్ వ్యక్తుల హవా కొనసాగకుండా, గత వీఆర్ఏల కుమారులు కార్యాలయానికి రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. లేనట్లయితే తక్షణమే ఆ ప్రైవేట్ వ్యక్తుల వారి పేర్లతో సహా హనుమకొండ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. దీంతోపాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ట్విట్టర్, ఫాక్స్ ద్వారా సమాచారాన్ని అందిస్తామని తెలిపారు.

# పేదల కష్టం ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుంది



**–సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని..**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ (మన వార్తా ప్రతినిధి )**
పేదల కష్టం ఉన్నంతవరకు ఎర్రజెండా ఎప్పుడూ ఉంటుందని సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని అయిలయ్య అన్నారు సోమవారం సుజాతనగర్ శాఖ సమావేశం సిరిగిరి మురళి అధ్యక్షతన సుందరయ్య నగర్ లో నిర్వహించారు మొదట సుజాతనగర్ మెయిన్ రోడ్డు నుండి సభ ప్రాంగణం వరకు భారీ ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చినంక 6 గ్యారంటీల అమలను తుంగలో తొక్కారని విమర్శించారు రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని అదేవిధంగా రైతుబంధు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు రైతుబంధు 15000 ఎకరాకు అదేవిధంగా కూలి బందు 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఇందిరమ్మ కమిటీల పేరుతో కాలయాపన చేయటం తప్ప పేదలకు ఒరిగిందేమీ లేదని అన్నారు సుజాతనగర్ మండలంలో తాగునీరు రోడ్లు విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోనే జరిగాయని తెలిపారు రాబోయే రోజుల్లో ఆరు గ్యారంటీల అమలుకై పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కీ బాలరాజు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ కాత్రాల తిరుపతిరావు బచ్చలి కూర శ్రీను గండమల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు 26న నిరసనలు



**–అన్ని యూనియన్ల ఆధ్వర్యంలో నిరసనలు...**
**హుజూర్ నగర్ నవంబర్ 20 (మన వార్త)**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఈనెల 26న నిరసన కార్యక్రమాలు
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని 10 జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిక కరుణాకర్ రెడ్డిలు తెలిపారు. బుధవారం పట్టణంలో ఈనెల 26న తలపెట్టిన నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందన్నారు. డీజిల్ పెట్రోల్ గ్యాస్ ఇతర నిత్యవసర ధరలను పెంచి పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారాన్ని మోపిందన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికులకు తీరని అన్యాయం చేసిందన్నారు.కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ను సవరించాలని, అత్యధిక ధనవంతుల ఆదాయంపై టాక్స్ పెంచి దానిని విద్యా, వైద్యం వంటి వ్యవసాయ రంగాలకు కేటాయించాలన్నారు నాలుగు లేబర్ కోడ్స్ తో పాటు విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని, బొగ్గు బ్లాకుల వేలాన్ని వాయిదా వేయాలని, నేరుగా సింగరేణికే బొగ్గు గనులు కేటాయించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పెన్షన్ 10000 అందరికీ అందించాలని ఇతర డిమాండ్లు అమలు చేయాలని కోరారు ఈకార్యక్రమంలో.కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి యరగాని గురువయ్య ఐ ఎన్ టియు సి పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్.మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి. జిల్లా సహాయ కార్యదర్శి చింతకాయల రాము. బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు సయ్యద్ ముస్తాఫా.నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి మండల అధ్యక్షురాలు గడ్డం వెంకటమ్మ.చింతలపాలేం మండల అధ్యక్షులు కత్తుల రవిందర్.నేరెడుచర్ల మండల అధ్యక్షులు శ్రీనివాస్.ఎస్ డబ్ల్యూ సి గోడమ్స్ యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్నఫ్రూట్ మర్చంట్ యూనియన్ అధ్యక్షులు మద్దం నాగేందర్.పెట్టి వేండర్స్ యూనియన్ అధ్యక్షులు జాన్ సైదా.. పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శీలం వీరయ్య.. ఆటో యూనియన్ అధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



**హుజూర్ నగర్ నవంబర్ 20 (మనవార్త)**
**–బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశముక్..**
మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ మక్, తాజా మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరగాని బిక్షం గౌడ్, గడ్డం నాగయ్య యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య మరియు యూత్ మండల నాయకులు ఎరగానీ నరసింహారావు యరగని సైదులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరగాని వెంకటేశ్వర్లు ఎరగని గోపి సోమగానీ మట్టపల్లి శివాలయ చైర్మన్ చిమట సైదులు సోమగాని నాగేశ్వర రావు తోట వీరబాబు కష్టాల వెంకన్న నల్లపాటి సైదులు పాల్గొన్నారు.

## ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ సభనీ విజయవంతం చేయండి



**-ఏబీఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు మందనరేష్ ,బోట్ల నరేష్..**

**హానుమకొండ నవంబర్ 20(మన వార్త ప్రతినిధి, కొడెపాక(శ్రీకాంత్):**(కె యు సి)కాకతీయ యూనివర్సిటీలో అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఏబీఎస్ఎఫ్ 20వ ఆవిర్భావ సభనీ విజయవంతం చేయాలనీ కాకతీయ యూనివర్సిటీలో ఏబీఎస్ఎఫ్ కెయూ ఉపాధ్యక్షులు అర్షం చరణ్ ఆధ్వర్యంలో క్యాంటిన్ దగ్గర కరపత్రాలని విడుదల చేసిన ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ ప్రధాన కార్యదర్శి బోట్ల నరేష్ లు విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపరిష్కారం కోసం ఏ బీఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని గుర్తు చేశారు అంబేద్కర్, పూలే, కాన్షిరాం ఇతర మహనీయులు ఆశయాలను సాధించడానికి ఏబీఎస్ఎఫ్ ముందు వరసలో ఉండి పోరాటం చేయడం జరుగుతుందనీ అన్నారు. విద్యార్థులకు ఎక్కడ సమస్యలు ఎదురైనా అక్కడ ఏబీఎస్ఎఫ్ జెండా ఉంటుందని అన్నారు జిల్లాలో విద్యార్థులకోసం వారి సమస్యలపరిస్కారమే లక్ష్యంగా పోరాటం చేస్తున్న ఏబీ ఎస్ ఎఫ్ సంఘాన్ని విద్యార్థులు ఆదరించాలని అన్నారు. ఈ నెల 30న కెయూ గ్రంధాలయం ముందు జరిగే ఏబీఎస్ఎఫ్ ఆవిర్భావ సభను విద్యార్థులందురు హాజరై విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఏబీఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండారి పృథ్వి రాజ్, చైతన్య అశోక్, గౌతమ్,మధు,విష్ణు,కిరణ్, వెంకటేష్, సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రాములు



**జగిత్యాల, నవంబర్(మనవార్త సాకేత )**
మెట్ పల్లి డీఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన రాములు బుధవారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి ఉత్సవాలు



**జగిత్యాల, నవంబర్ 20(మనవార్త సాకేత )**
తెలంగాణ రాష్ట్ర స్థాయి సద్భావన పురస్కారాలు – 2024 పురస్కరించుకుని నంబి రాజేందర్ శర్మ ని ఉత్తమ ఉపాధ్యాయులుగా స్రవంతి నృత్య కళానికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు అందె మారుతి బాపూజీ సన్మానించారు. ప్రతి సంవత్సరం శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నామని అందె మారుతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన ప్రతిభను గుర్తించి ఈ ప్రతిభ పురస్కారాలు నాకు అందించినందుకు, ఈ ప్రతిభా పురస్కారాలు అందజేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## బి.ఆర్.ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్...




**జగిత్యాల, నవంబర్20(మనవార్త సాకేత )**
వేములవాడ లో సిఎం రేవంత్ పర్యటన సందర్భంగా బి.ఆర్.ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన మల్యాల పోలీసులు. మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమంది బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇలాంటి అరెస్టులు ఎన్నో చూసి తెలంగాణను సాధించుకొని వచ్చిన వాళ్ళమని, ఈ అరెస్టులకు మేమూ భయపడమని ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ప్రజల రక్షణ కోసం బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ కూడా రక్షణగా ఉంటామని అన్నారు. ఇలా అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.


## రాజన్న ఆలయ అభివృద్ధికి నిధుల వరద..



**-ఇప్పటికే రూ.127 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి..**
**-వేములవాడ శ్రీ రాజరాజేశ్వర అన్నదాన సత్రానికి 35.25 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రేవంత్ రెడ్డి సర్కారు...**

**వేములవాడ, నవంబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):** బీసీ సంక్షేమశాఖ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ చొరవతో,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో నిధులు మంజూరు,వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు, శీఘ్ర దర్శనం కలిగేలా ఆలయ విస్తరణ చేపడుతున్న విషయం విదితమే.. ఇప్పటికె రాజన్న ఆలయానికి పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర అన్నదాన సత్రానికి 35.25 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవో ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.ఆగస్టులో స్వామి వారి దర్శనానికి వచ్చినపుడు హామీ ఇచ్చి, కేవలం మూడు నెలలు గడిచేలోగా ప్రభుత్వం నుండి నిధుల విడుదల అయ్యేలా చేసిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా, మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి అన్నదాన సత్రం మంజూరు చేయడం పై రాజన్న భక్తుల హర్షం.

## గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్న మణికంఠ ఏజెన్సీ పై కేసు



**వేములవాడ, నవంబర్ 20 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో గడువు ముగిసిన ఆహార పదార్థాలు(చిప్స్), ఇతర పదార్థాలు విక్రయిస్తున్న ఏజెన్సీ పై కేసు నమోదు చేశారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మణికంఠ ఏజెన్సీ లో గడువు తేదీ ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష తనిఖీ చేశారు. ఏజెన్సీ నుంచి 6100 విలువైన ఆహార పదార్థాలు సీజ్ చేశారు.

## మడిపడిగే రాజు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న గోలి సంతోష్



**గజ్వేల్ నవంబర్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
హైదారాబాద్ మనికొండ లో ప్రముఖ వ్యాపారవేత్త వి బి జి గ్రూప్స్ భాగస్వామి మడిపపడిగే రాజు నూతన గృహ ప్రవేశ కార్యక్రమం బుదవారం అట్టహాసంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి గజ్వేల్ కి చెందిన ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్,తోట బిక్షపతి, అయిత సత్యనారాయణ హాజరయ్యారు ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ వాసవి బిజినెస్ గ్రూప్ ద్వారా వ్యాపారంలో రాణిస్తు సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మడిపదిగే రాజు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.

## బీసీల సమరభేరి సభను విజయవంతం చేయండి



**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ ముదిరాజ్...**
**-బీసీల సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ...**
**-కుల సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు...**

**జగిత్యాల, నవంబర్20(మనవార్త ప్రతినిధి సాకేత )**
జగిత్యాల జిల్లా కేంద్రంలోని కౌండిన్య హాల్లో బుధవారం రోజున జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకట్ ముదిరాజ్ ఈనెల 25న హైదరాబాదులోని రవీంద్ర భారతిలోజరిగేబీసీలసమరభేరి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుండి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు,అన్ని కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని బీసీల సమస్యలగురించిఏర్పాటుచేసిన సమరభేరి కార్యక్రమంలో పాల్గొని సభను విజయవంతం చేయగలని, కోరారుదేశంలో70 శాతం కలిగిన బీసీలకు కేవలం 2000 కోట్ల బడ్జెట్ కేటాయించడం బీసీలను అలగదొక్కే కార్యక్రమంలో ఒక భాగం అన్నారు,70 కోట్ల జనాభాకు కేంద్రంలోఒక వెనుకబడినతరగతులమంత్రిత్వశాఖనుఏర్పాటుచేయాల న్నారు,చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు హైదరాబాదులో జరిగే ఈ సమరభేరి కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లాలోని అన్ని కుల సంఘాల ప్రజలు హాజరుకావాలని రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘంరాష్ట్ర ప్రధాన కార్యదర్శులు,టి.నందగోపాల్ చిగుర్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఅవారిలత,కార్యదర్శిముసిపట్లలక్ష్మీనారాయణ,యువజన సంఘం జిల్లా అధ్యక్షులుకొక్కుగంగాధర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, విద్యార్థిసంఘం జిల్లా అధ్యక్షులు,దండుగులవంశీ, జిల్లామహిళా సంక్షేమ సంఘం సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా, సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లిమల్లీశ్వరి,పట్టణాధ్యక్షుడురాపర్తిరవి,కోటగిరిరాజేష్,చిలుకరాజలింగం,యూత్ కో-ఆర్డినేటర్ హృషి కేష్,బిసినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎల్ రమణ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల పద్మశాలి సేవా సంఘం నూతన కమిటీ




**జగిత్యాల,నవంబర్ 20(మనవార్త సాకేత )**
జగిత్యాల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ గంగాధర్ ,ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ మరియు కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్ రమణ నివాసంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ ని కలిశారు.వారి వెంట తీసుకొచ్చినటువంటి తీర్థ ప్రసాదాలు గాయత్రి దుర్గాదేవి ఫోటో జ్ఞాపికను మాతృమూర్తి ఎల్ లలితమ్మ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పద్మశాలి అధ్యక్షుడు వొళ్లల గంగాధర్,ఎల్ శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, కొప్పు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తిలో వాటా ఇవ్వాలని మామ పై దాడికి పాల్పడిన ట్రాఫిక్ కానిస్టేబుల్



**తెలంగాణ స్టేట్ ఇంచార్జ్,భాస్కర్ చారి,నవంబర్20 మనవార్త.**
హైదరాబాద్ లోని లంగర్హౌస్కి చెందిన కానిస్టేబుల్ ఎం.డి.షాహిద్ ఖాన్ అనే వ్యక్తి గత కొద్దీ రోజులుగా మామ ఆస్తిలో తనకు కూడా వాటా ఇవ్వాలంటూ ఇందిరా నగర్లో ఉంటున్న బామ్మర్ది అబ్దుల్ వాహిద్ మరియు మామ పై దాడికి పాల్పడ్డాడు. తనకి ఆస్తిలో వాటా ఇవ్వకపోతే మామ కుటుంబ సభ్యులందరి అంతు చూస్తానాంటూ బెదిరింపులకి పాల్పడ్డ కానిస్టేబుల్ షాహిద్. తన అధికారంతో తనను ఎవ్వరు ఏమి చేయలేరంటూ మామ కుటుంబం పై చిందులు. తమకు కానిస్టేబుల్ షాహిద్ నుంచి ప్రాణ హాని ఉందంటూ బాధితుడు అబ్దుల్ మోహిద్ జూబ్లీహిల్స్ పోలీసులకు పిర్యాదు. నిందితుడి పై కేసు నమోదు చేసి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వేడుకున్న బాధిత కుటుంబ సభ్యులు.

## ఇందిరా మహిళా శక్తి సభ్యులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి





**-జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ గారు**

**జగిత్యాల, నవంబర్ 20 ( మన వార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ వరంగల్ సభ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయోత్సవ సభ లో పాల్గొన్న సందర్భంగా వేదికపై ప్రసంగించడం జరిగింది.ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈపతకం ప్రవేశపెట్టారని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.ఇందిరా గాంధీ ఆశయాల మేరకు మహిళలను స్వయం సాధికారత కలిగిన శక్తులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్యాచరణను అమలు చేస్తున్నదని జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. ఇలాంటి వేదికల పైన మాట్లాడటం కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందరు అర్థం చేసుకొని వాటిని ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## గజ్వేల్ లో ఉన్న బ్యాంకులను సందర్శించిన గజ్వేల్ సిఐ బి సైదా



**గజ్వేల్ నవంబర్ 20(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఉన్న బ్యాంకులను సందర్శించిన గజ్వేల్ సిఐ బి సైదా ఈ సందర్భంగా గజ్వేల్ లో ఉన్న అన్ని బ్యాంక్ మేనేజర్ లో తో మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం ఎస్బిఐ బ్యాంకులో జరిగిన దోపిడి గురించి వివరిస్తూ బ్యాంకులో ఉండవలసిన జాగ్రత్తల గురించి వివరించారు బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల గురించి, మరియు లాకర్స్ సేఫ్టీ, బ్యాంక్ కు వచ్చే ప్రజలకు ఎలా లావాదేవులో తీసుకొచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలో సూచించారు అలాగే ఏ వ్యక్తి అయినా ఎక్కువ అమౌంట్ తీసుకొస్తే వారిని జాగ్రత్తగా వాళ్ళకి సేఫ్టీ ఉండేలా సూచనలు ఇవ్వాలని అన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనతో వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు



**శంకరపట్నం:నవంబర్ 20(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం తాడికల్ శివారులో బుధవారం పోలీసులు చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శనం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నందున దళిత బంధు బాధితులు అడ్డుకుంటారని ముందస్తుగా పోలీసులు హుజురాబాద్ వైపు నుండి కరీంనగర్ వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు.ముఖ్యమంత్రి పర్యటనలో దళిత బంధు పరిహారం రాలేదని ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు,లబ్ధిదారులు వెళ్లే అవకాశం ఉన్నందున ఆ కార్యక్రమం అడ్డుకుంటారన్న సమాచారంతో పోలీస్ అధికారులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ ఎస్సైలు రవి,తిరుపతి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**హసన్ పర్తి, నవంబర్20(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**:హసన్ పర్తి మండలంలోని పలు గ్రామాలల్లో 21 గురువారాము ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారి ఏడీ అశోక్ తెలిపారు. హసనపర్తి,పెంబర్తి, గంటూర్ పల్లి, సీతంపేట గ్రామాలలో విద్యుత్ పనుల వల్ల గురువారం మూడు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీ అశోక్ తెలిపారు.

## దళిత భూములకు అండగా ఉండాలిసంపన్నుల భూముల కొరకు దారి మళ్ళిన సర్వే అని వివరించాము




**నవంబర్ 20 మన వార్త ప్రతినిధి -తాడూర్ ఎస్సై గురు స్వామికి రిప్రెంటేషన్ ఇవ్వడం జరిగింది..**
నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు గ్రామం లో మా భూములు 167 కే కు బైపాస్ కు మా భూములు ఇవ్వలేము అనికల్వకుర్తి నంద్యాల జాతీయ రహదారి 167కే తాడూరు బైపాస్ దళిత భూముల నుంచి రద్దుకు మీ వంతు దళిత రైతులకు డిపార్ట్మెంట్ పరంగా సహకరించాలని మేము తాడూరు గ్రామానికి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి చెందిన రైతులను నిస్సహాయలాలు భూమి నే ఆధారంగా చేసుకుని జీవితాన్ని కొనసాగించు కొను దళిత రైతులము పచ్చని మా పంట పొలాల పైన నేషనల్ హైవే 167కే భూతము మా జీవితాల్లో చీకటి నింపాలని చూస్తుంది కాబట్టి మాకు భూములు ఎక్కువగా లేవు సంపన్నుల భూములకు ధరలు పెరిగే విధంగా 1,2,3 , లైన్లు చేసి ఎక్కడైతే ప్రశ్నించరో ఎక్కడైతే డబ్బు లేదో అక్కడ తాడూరు ఊర్లో తీసుకోవడానికి అవకాశం ఉన్న రాజకీయ నాయకుల అండదండలతో ఈ 4 లైన్ ఎన్నుకున్నారు ఎన్నుకోవడంలో కూడా ఎన్నో మార్పు చేర్పులు జరిగి సంపన్నుల భూములకు రెక్కలు వచ్చే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెరిగే విధంగా మా భూముల పైకి మళ్లించారు. ఇది ఎంతో మంది చేతులు మారడంతో మా భూముల పైకి వచ్చినారు కాబట్టి మేము భూమి ఇవ్వలేము కాబట్టి డిపార్ట్మెంట్ మాపై కన్నేర చేయకుండా మాకు సహకరించి మా భూములు 167 కే మళ్ళించకుండా రైతులకు సహకరించాలని తాడూరు దళిత రైతులుగా మీకు మా విన్నపాన్ని చేసుకోవడం జరుగుతుందని రైతన్నలు అన్నారు ఈ కార్యక్రమంలోతాడూరు దళిత రైతులుచింత సత్తి.ఏనుపోతుల కాశన్న.మంచాల మల్లేష్.చింత హనుమంత్.చింతసత్యనారాయణ మంచాల శేఖర్. తదితరులు ఉన్నారు.

# మొలంగూర్ లో తహసిల్దార్ యాదృచ్ఛిక సర్వే



**శంకరవట్నం:నవంబర్ 20(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో బుధవారం తహసిల్దార్ బత్తుల భాస్కర్ యాదృచ్ఛిక సర్వే చేశారు. గ్రామంలో కులగణన సర్వే ఎన్యూమరేటర్లు చేస్తున్నారు. ఎన్యూమరేటర్లు చేసే సర్వేను గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ భాస్కర్ యాదృచ్ఛిక సర్వే చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకిషన్,పంచాయతీ కార్యదర్శి ఎలగందుల శ్రీనివాస్,సుజన, వివో సయ్యద్ జాహేదా, ఇలియాస్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ లో నేడు పలుకాలనీలలో విద్యుత్ అంతరాయం



**చిల్కానగర్ ,నవంబర్ 20, మన వార్త**
చెట్ల కొమ్మలు కత్తిరించడం, ఇతర నిర్వహణ, విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా 21వ తారీఖు గురువారం రోజున పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. మల్లిఖార్జున నగర్ ఫీడర్ లోని మల్లిఖార్జున నగర్, నాయిగూడ, కుమ్మరి కుంట, చిలుకానగర్, న్యూ రాంనగర్, శివాలయం ఏరియా, ప్రభుత్వ పాఠశాల ప్రాంతాలలో ఉదయం 10.30 గంటల నుండి 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించవలసిందిగా విద్యుత్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గంజాయి,డ్రగ్స్,మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు




**జమ్మికుంట నవంబరు20(మన వార్త ) :**
అంతర్జాతీయ పిల్లల దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని కాకతీయ హైస్కూల్ లో జమ్మికుంట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో గంజాయి,డ్రగ్స్,మాదక ద్రవ్యాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో అధికారులు మత్తు పదార్థాలు తీసుకోవడం వలన కలిగే దుష్పరిణామాలను పిల్లలకు వివరించారు. డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విలువలతో కూడిన జీవితాన్ని నిర్మించుకోవాలని, శ్రద్ధగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఎక్సైజ్ సిఐ ఎం.మాధవిలత, ఎస్సై ఎం. సౌమ్య, సిబ్బంది, స్కూల్ యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వస్తున్నారని ఎక్కడికక్కడే ముందస్తు అరెస్టులు



**ఇల్లంతకుంట నవంబర్: 20 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లో ఏబీవీపీ నాయకులను అధికార బలంతో ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదని విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ గొంతును నొక్కలేరని ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కే%శీ% నాగరాజు అన్నారు.బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వేములవాడ పర్యటన సందర్భంగా.ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు అక్కే%శీ% నాగరాజు.మండల కన్వీనర్ కూనాబోయిన ప్రవీణ్ ను.అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేయడం సిగ్గు చేటు అని అన్నారు.విద్య రంగ సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారు అని అలాగే జిల్లా విద్య అధికారి ఆదేశాల మేరకు ప్రైవేట్ పాఠశాలలు మూసి వేసి పాఠశాలలకు సంబంధించిన బస్సు లను సీఎం మీటింగ్ తీసుకు పోవడం కరెక్ట్ కాదని అగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా విద్య అధికారి కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని ఇక మీద కాంగ్రెస్ పార్టీ కె పని చెయ్యాలి అని ఒక విద్య అధికారి అయి ఉండి ఇలా చేయడం హెలనీయం అని ఇలా చేస్తే రానున్న రోజుల్లో ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు ఎదురుకొక తప్పదు అని ఏబీవీపీ నాయకులు హెచ్చరించారు.

## జిల్లా పరిధిలోని పాఠశాలలు కళాశాలలో మత్తు పదార్థాల అనర్థాలపై జిల్లా పోలీస్ అవగాహన కార్యక్రమాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 20 (మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలోని పాఠశాలలు కళాశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వలన వాటిల్లే నష్టాల గురించి స్థానిక పోలీస్ సిబ్బంది అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చాలామంది యువత మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, మత్తు వలన విచక్షణ కోల్పోయి ప్రమాదాలకు గురవ్వడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడడం చేస్తున్నారని, అలాంటివారిలో మార్పు తీసుకురావడానికి పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను వినియోగించడం ద్వారా యువత భవిష్యత్తు నాశనం కాకూడదనే సదుద్దేశంతో పోలీస్ శాఖ తరపున ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలో ర్యాగింగ్ వంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని స్కూళ్లు, కళాశాలలో యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణా చేసినా, విక్రయించినా, వినియోగించడం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ దిశగా పటిష్టమైన ప్రణాళికతో జిల్లాలోని పోలీసు అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ప్రజలను కోరారు.

# కిట్స్ వరంగల్ కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన విజయ వంతం




**హసన్ పర్తి నవంబర్20 (మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**
57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ వారు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన విజయ వంతం గా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వ విద్యాలయం యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ మెంబర్ ఇంచార్జ్ మరియు కె యు ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్, జంతు శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ జి. శమిత జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక పరదర్శన ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం, వికాసం కలుగుతుందని, విద్యార్థుల ఆలోచన లో మార్పు, జ్ఞాన సముపర్జన కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ వైపు కాకుండా పుస్తకం వైపు ఆకర్షితులు కావాలని ఆకాంక్షించారు. అదే నా దృష్టిలో గొప్ప నవ సమాజ నిర్మాణానికి పునాది రాయి అవుతుందని సగర్వంగా ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పబ్లిషర్స్ తమ నూతన పుస్తకాలను వినూత్న సాంకేతిక జ్ఞాన సముపార్జనకు ప్రదర్శించారు. ఈ గ్రంథాలయ వారోత్సవాలలో భాగం గా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, డిబేట్ పోటీల కార్యక్రమాలు నిర్వహించి అందులో ప్రతిభ కనిపించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి అధ్యక్షోపాన్యాసం చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరుగైన సాంకేతిక సేవలు అందించాలనే లక్ష్యంతో కళాశాల గ్రంథాలయాన్ని డిజిటల్ టెక్నలజితో అత్యాధునికరించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.ఈ సందర్భంగా కళాశాల లైబ్రరీ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బి, రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ డాక్టర్ కె. ఇంద్రసేనా రెడ్డి, మరియు వివిధ విభాగాధిపతులు, డీన్స్, గ్రంథాలయ సిబ్బంది ఎం. నిరంజన్, ఎం. అరుణ్ కుమార్, పి. సుమలత, టి. రాజు విద్యార్థినీ విద్యార్థులు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ పేర్లతో అగ్రవర్ణ భూములను పక్కనపెట్టి అమాయక ప్రజల భూములను లాక్కోవాలని చూస్తున్న రేవంత్ రెడ్డి



**నవంబర్ 20. మన వార్త ప్రతినిధి -మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో కడ్తాల్ నుండి లగచర్లకు బయలుదేరిన గిరిజన నాయకులు..**
గచర్లలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి కడ్తాల్, ఆమనగల్, మాడుగుల, తలకొండపల్లి మండలాల నుండి మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన నాయకులు లగచర్లకు బయలుదేరారు. అల్లుడి స్వలాభం కోసం అమాయకపు గిరిజనుల నుండి భూములు లాక్కోవడానికి గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి అనేక రకాల ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ మానుకొని గిరిజనుల పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయం జరుగుతున్న గిరిజనులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మొన్న లగచర్లలో ఎస్టీ కమిషనర్ బృందం పర్యటిస్తే వారిని కల్వకుండా పోలీసులు అడ్డుకున్నారని, అన్యాయం పై ప్రశ్నిస్తే అమాయకపు గిరిజనులను ఎక్కడికక్కడ అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. లగచర్లలో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రస్థాయి గిరిజన మంత్రులు, నాయకులు, గిరిజన సంఘాలు స్పందించాలని కోరారు. రేవంత్ సర్కార్ గిరిజనులపై ఇదే రకమైన ధోరణి కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా రోజుకొక విధంగా నిరసనలు దీక్షలు చేపడతామని హెచ్చరించారు. లగచర్లలో గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకునేందుకు ఈరోజు వారిని కలవడానికి కడ్తాల్ నుండి గిరిజన నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాడుగులు మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, ఆమనగల్ మాజీ జెడ్పీటిసి అనురాధ పత్య నాయక్, మాజీ ఎంపిటిసి నాగులు, మాజీ ఎంపిటిసి లచ్చిరా నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ సర్పంచ్లు తులసి రామ్ నాయక్ లోకేష్ నాయక్ హరిచంద్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ రమణ, శారద పాండు, మాజీ డైరెక్టర్ రమేష్, మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్, శ్రీను నాయక్ అంజి నాయక్ మోతిలాల్ నాయక్ శ్రీను నాయక్ జగన్ సక్రు నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 16వ ఇషా గ్రామోత్సవం త్రో బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు కొత్తపల్లి టీం ఎంపిక



**గంభీరావుపేట నవంబర్ 20 మనవార్త ప్రతినిధి**
ఈనెల 16వ తేదీ శనివారం రోజున రాజన్న సిరిసిల్ల మినీ స్టేడియంలో 16వ ఇషా గ్రామోత్సవం లో భాగంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రూరల్ ప్రీమియర్ లీగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. దీనిలో మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో 13 మండలాలకు సంబంధించినటువంటి ప్రాంతీయ మహిళా మరియు విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. అనగా 21 సంవత్సరాల పైబడిన మహిళలు,13 నుండి 21 సంవత్సరాల మధ్యగల విద్యార్థినిలు పాల్గొనాల్సి ఉంటుంది. దీనిలో కొత్తపెల్లి గ్రామం యొక్క త్రో బాల్ టీం అత్యున్నత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలలో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొనడానికి హర్హత సాధించడం జరిగిందని ఆ జట్టు యొక్క కోచ్ మరియు జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాల పిడి భాను గారు తెలియజేయడం జరిగింది. దీనికి గాను గెలుపొందిన క్రీడాకారులను కుటుంబ సభ్యులు మరియు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు సార్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. విరు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని కోరడం జరిగింది. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 01 తేదీన డిపిఎస్ నాచారం హైదరాబాదు నందు జరగడం జరుగుతుంది . జట్టు కోచ్ భాను గారు మాట్లాడుతూ ఈ విజయం మహిళా క్రీడాకారుల కుటుంబ సభ్యులది మరియు కొత్తపల్లి పాఠశాల క్రీడాకారులది. రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనబరచడానికి జట్టు కోచ్ గా నా వంతు కృషి చేస్తానని క్రీడాకారులకు మంచి క్రీడా నైపుణ్యతను నేర్పిస్తానని చెప్పడం జరిగింది.



# శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు



**జమ్మికుంట, నవంబర్ 20( మన వార్త):**
భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జమ్మికుంట లోని సాయి మందిరంలో బాబా 99వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రాత్రి (శక్తి స్వరూపిణి దినోత్సవం) అంతర్జాతీయ సత్యసాయి సేవా సంస్థల మహిళా డే ను నిర్వహించారు. 99మంది మహిళల ఆధ్వర్యంలో సామూహిక పాదుకలకు మరియు అష్టోత్తర పూజ చేశారు. అనంతరం స్వామి వారిని దివ్య మంగళ హారతులతో కొలిచారు. స్వామి వారి దివ్య పాదుకలను సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్, స్వామి దూతగా డాక్టర్ ముక్క మౌనిక, పారిజాతం డాక్టర్ సావిత్రి గన్ను శోభారాణి గన్ను విశాలక్ష్మి తదితర మహిళ విభాగ్ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు నిర్మిస్తే ఉపేక్షించేది లేదు..

**-మున్సిపల్ కమిషనర్...**



**జమ్మికుంట,నవంబర్ 20( మన వార్త):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఏక్కడ ఎలాంటి అనుమతులు లేకున్న ఇండ్లు నిర్మించినా, అక్రమంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేదిలేదని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ హెచ్చరించారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో మున్సిపల్ కు సంభందించిన ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఇంటి యజమానికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, బుధవారం రాత్రి వరకు ఆక్రమించిన భూమిని ఇంటి యజమానే కూల్చివేస్తే పక్క నిర్మాణ స్థలానికి సమస్య లేకుండా ఉంటుందని లేకుంటే మున్సిపల్ జేసిబి తో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తామని హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి కొలతలు చేసి ప్రభుత్వ భూమిని అక్రమించినట్లు తేల్చారని ఆయన అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇంటి పర్మిషన్లు కావాలనుకునే వారు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ రుసుం కాకుండా ఎటువంటి లంచాలు అడిగితే మున్సిపల్ కమిషనర్ గా నాకైన, ఎసిబి అధికారులకు అయిన సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, ప్రదీప్ కుమార్, వార్డు ఆఫీసర్ రామరాజులతో మున్సిపల్ మేనేజర్ జీ రాజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన..



**జమ్మికుంట, నవంబర్ 20( మన వార్త ప్రతినిధి):**
మాదకద్రవ్యాల వాడకం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని పట్టణ ఎస్సై ఆరోగ్యం అన్నారం. మాదకద్రవ్యాల నిర్మూలనపై జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో స్రవంతి కళాశాల విద్యార్థులకు జమ్మికుంట పట్టణ ఎస్సై ఆరోగ్యం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగించడం వలన అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వాటి వినియోగం వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎవరైనా గంజాయి లాంటి పదార్థాలను వినియోగించమని కోరినట్లయితే తిరస్కరించి, ఆ విషయాన్ని పోలీసులకు తెలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలిస్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చట్టంలో కీలక మార్పు..




**నవంబర్ 20 మన వార్తా ప్రతినిధి**
తెలంగాణ : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. ఆ మేరకు ప్రస్తుతం ఉన్న పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించేందుకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, కార్పొరేటర్, కౌన్సిలర్‌గా పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలు ఉన్న వ్యక్తులే అర్హులు. దీనితో చాలా మంది పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరికీ పోటీచేసే అవకాశం కల్పించాలని క్షేత్ర స్థాయిలో డిమాండ్ వస్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుత చట్టానికి సవరణ చేయాలని భావిస్తున్నట్టు సెక్రెటేరియట్ వర్గాల్లో టాక్ నడుస్తున్నది. త్వరలోనే చట్ట సవరణ ఇకపై ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వ్యక్తులు సైతం లోకల్ బాడీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించనుంది. ప్రస్తుత చట్టంలో జూన్1, 1995 తర్వాత మూడో సంతనం ఉన్న వ్యక్తులు పోటీచేసేందుకు అనర్హులు. ఈ నిబంధనను తొలగించాలని చట్టం నుంచి సవరించేందుకు సీఎం సానుకూలంగా ఉన్నట్టు పార్టీ వర్గాల్లో ప్రచారం ఉంది. త్వరలో జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో చట్ట సవరణ చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తున్నది. ముందుగా సమగ్ర కుటంబ రాజకీయ, ఆర్థిక సర్వే పూర్తయిన వెంటనే, బీసీ జనాభా లెక్కింపు, రిజర్వేషన్లను ఫైనల్ చేయనున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న పంచాయతీ, మున్సిపల్ చట్టాలను సవరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పంచాయతీ చట్టంలో సర్పంచులపై వేటు వేసే అధికారం కలెక్టర్లకు అప్పటి ప్రభుత్వం కట్టపెట్టింది. దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చినా బీఆర్‌ఎస్ సర్కారు పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సర్పంచులపై కలెక్టర్లు వేటు వేసే నిబంధనను తొలగించాలని భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

# రాజేందర్ అన్న బాగున్నావా ఆత్మీయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..



**వేములవాడ నవంబర్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వెలిచాల రాజేందర్ అన్న ఎలా ఉన్నావు.. బాగున్నావా.. అన్న అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయంగా పలకరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడలో హెలిప్యాడ్ వద్ద వెలిచాల రాజేందర్ రావు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజేందర్ అన్న. ఎలా ఉన్నావు.. బాగున్నావా. అని ప్రత్యేకంగా పలకరించారు. రేవంతన్న బాగున్నా అని రాజేందర్ రావు సమాధానం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు తీసుకొని ఆత్మీయంగా పలకరించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎంతో పోరాట పటిమ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోని గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్న నేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 76 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులతో పాటు రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం హర్షణీయమని పేర్కొన్నారు. దశాబ్దాల కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని, ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న యార్న్ డిపోను ముఖ్యమంత్రి ప్రారంభించి వారి చిరకాల వాంఛను నెరవేర్చారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోని మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యలను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తున్నదని చెప్పారు. 4696 ఇండ్లను నిర్వాసితులకు మంజూరు చేయడం, వేములవాడలో యార్న్ డిపో కోసం 50 కోట్లు కేటాయించిందన్నారు. సిరిసిల్లలో చేపట్టనున్న 166 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కాలేజీ, హాస్టల్ భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, తన విజ్ఞప్తి మేరకు రాజన్న సిరిసిల్ల వేములవాడలో అనేక అభివృద్ధి పనులు చేపట్టేందుకు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు రాజేందర్ రావు అభినందనలు తెలిపారు. వేములవాడ ముఖ్యమంత్రి పర్యటనకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేసిన కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పేరుపేరునా రాజేందర్ రావు ధన్యవాదాలు తెలిపారు.

# పదవ తరగతి ప్రత్యేక తరగతులను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**జగిత్యాల, నవంబర్ 20 ( మన వార్తా ప్రతినిధి సాకేత)**
ఈనెల 4వ తేదీ నుండి ప్రారంభమైన పదవ తరగతి సాయంత్రం ప్రత్యేక తరగతులను జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హై స్కూల్ లో జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు సమ్మేటివ్ అసెస్మెంట్ 1 (%ూా% 1)ఫలితాలను విద్యార్థుల అడిగి తెలుసుకున్నారు తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను కష్టపడి చదవాలని వారన్నారు డిసెంబర్ నెల ఆఖరి వరకు సిలబస్ పూర్తి చేయాలని వారు కోరారు విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అందరూ పాఠశాలకు గైర్హాజరు కాకూడదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ సైన్స్ ఉపాధ్యాయులు ఆనందరావు, విద్యదేవి పాల్గొన్నారు

# విద్యార్థులకు పెన్నులు అందజేత..



**ఇల్లందకుంట,నవంబర్20( మన వార్త):**
అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంజిశెట్టి జగదీశ్వర్( రిటైర్ టీచర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జయప్రకాశ్ చేతుల మీదుగా విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందించడం,మంచి జిపిఏ కనబరిచిన విద్యార్థులకు మెరిటేరియస్ అవార్డ్స్ ఇవ్వడం, డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవం ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం, అర్ఫోన్ విద్యార్థులకు నోట్ బుక్స్ అందించడం, విద్యార్థులందరికీ డిక్షనరీలు పంపిణీ చేయడం లాంటివి ప్రభుత్వ సెక్టార్ పాఠశాలలో చదివే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ట్రస్టు ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. అంతేగాక సమాజంలోని ఆర్థికంగా వెనుకబడి చదువులో ముందున్న వారికి అవసరమైన బుక్స్ కొనివ్వడం,పూట గడవని వారికి గాసం అందించడం, వృద్ధాశ్రమాలలో అన్నదానము వస్త్రధానములు చేయడము, ఎండాకాలంలో పని చేసే ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందించడం, రోగస్తులకు ఆర్థిక సహాయం అందించడం, అన్నదానములు చేయడం, లాంటివి అనేక కార్యక్రమాలు ఈ ట్రస్టు ద్వారా సొంత డబ్బులు హెచ్చించి చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుడు కే దుర్గాజీ, సిహెచ్ వేణు, కే శంకర్, కే సత్యం, సుధాకర్, అన్నపూర్ణ, డి ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా పాదయాత్ర...

**-మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్...**




**ఇల్లంతకుంట నవంబర్: 20 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట: ఎస్సి,ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేపట్టిన పాదయాత్రకు ఇల్లంతకుంట మండల మాల మహానాడు సంఘ సభ్యులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల మాల మహానాడు సంఘ సభ్యులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తంగలపల్లి శివారులో పాదయాత్ర చేస్తున్న పిల్లి సుధాకర్,సభ్యులకు ఘనంగా స్వాగతం పలుకుతూ అక్కడి నుండి బద్దనపెల్లి వరకు పాదయాత్రలో పాల్గొని వారి పూర్తి మద్దతును తెలిపారు. వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని,దీనిని అడ్డుకుని తీరుతామని ఇందుకొరకు ఎలాంటి ఉద్యమలైన చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే డిసెంబర్ 1వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే భారీ బహిరంగ సభకు మాలలు లక్షల సంఖ్యలో పాల్గొని తమ బలాన్ని నిరూపించాలని కోరారు.

## 19 వ వార్డు లో ఘనంగా గందోత్సవంముఖ్య అతిథులుగా కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్



**నవంబర్ 20 మన వార్త ప్రతినిధి**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో సుభాష్ నగర్ కాలనీలో19 వ వార్డు సుభాష్ నగర్ లొ హాజ్రత్ సయ్యద్ జిందా మధార్ షా ఔలియా దర్గా యందు ఘనంగా గంధం నిర్వహించారు. ఇట్టి గాందోత్సవం లొ కల్వకుర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ షాహెద్ పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి ఎంతో పవిత్రంగాహాజ్రత్ జిందామధార్ షా ఒలియా దర్గా దగ్గర గాందోత్సవ పండగ ఎంతో ఘనంగా నిర్వహిస్తారని నిర్వహించిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆ అల్లా కృప వల్ల కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ నాయకులు సాదిక్, తాహీర్,షకీల్, అలీం,సోఫి,తయ్యుబ్,సుభాని,ఖయ్యుమ్,హిమాయత్ , మాసూమ్,మరియు వార్డు సభ్యులు, యూవకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడిని గుర్తించి ఏదైనా ఉద్యోగం కల్పించాలి



**వేములవాడ నవంబర్ 20 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందినటువంటి ఒక నిరుపేద కుటుంబానికి చెందినటువంటి ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందినటువంటి వికలాంగుడు ఓదెల నరేష్ రోజురోజుకు ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ తన బ్రతుకును వేలదీస్తున్నాడు వికలాంగుడు ఓదెల నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నారు చాలాసార్లు కుటుంబం రోడ్డు పాలు అయింది వికలాంగుడు ఓదెల నరేష్ డిగ్రీ ఐటిఐ వరకు విద్యాభ్యాసం పూర్తి చేశారు 2011 నుండి ఉద్యోగం కోసం కాళ్లు అరిగే వరకు తిరుగుతున్న గాని ఏమాత్రం కనికరం చూపిన దాకాలు లేవు గత ప్రభుత్వం ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వికలాంగుడు అని చూడకుండా పట్టించుకున్న పాపాన పోలేదు వికలాంగుడు ఓదెల నరేష్ కుటుంబంతో కట్టు తిట్టాడుతున్నాడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల తన కుటుంబం బాగుపడుతుందని వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన రేవంత్ రెడ్డి ని కలిసేందుకు వెళ్లిన వికలాంగులు ఓదెల నరేష్ పోలీస్ వాళ్ళు ఎంత ఇబ్బంది పెట్టినా పోలీసు వాళ్ళు దగ్గరికి రాకుండా చేసిన రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఇతనిపై దయ కరుణ కటాక్షం చూపించి ఈ నిరుపేద వికలాంగుడి కుటుంబాన్ని ఆదుకొని ఏదైనా చిన్నపాటి ఉద్యోగం కల్పించాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్.